ఎల్‌ఆర్‌ఎస్‌పై ద్వంద్వ వైఖరి

పెద్దపల్లి : అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న దాసరి, బీఆర్‌ఎస్ నాయకులు

- ఫీజు వసూలు చేయడం అన్యాయం
- బీఆర్‌ఎస్ నియోజక వర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

పెద్దపల్లి, మార్చి7: కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్‌ఆర్‌ఎస్‌పై ఫీజు వసూలు చేయడం అన్యాయమని బీఆర్‌ఎస్ పెద్దపల్లి నియోజక వర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రలోని కలెక్టరేట్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీకి బీఆర్‌ఎస్ నాయకులతో కలసి గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ, ఎల్‌ఆర్‌ఎస్ విషయంలో కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నదని ధ్వజమెత్తారు. ఎన్నికలకు ముందు ఉచితంగా ఎల్‌ఆర్‌ఎస్ చేస్తామన్న కాంగ్రెస్, అధికారంలోకి రాగానే మాట మార్చిందన్నారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు 25 లక్షల కుటుంబాలకు ఉచితంగా ఎల్‌ఆర్‌ఎస్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు బండారి స్రవంతి శ్రీనివాస్, బాలాజీ రావు, ఉప్పు రాజ్‌కుమార్, శ్రీధర్, కార్తీక్, స్వామి, మార్కు లక్ష్మణ్, ఆకుల స్వామి వివేక్, కాసిపాక వాసు, రవీందర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఆర్‌ఎస్‌ను ఉచితంగా చేయాలి

మంథని, మార్చి 7: కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్‌ఆర్‌ఎస్ ఉచితంగా చేయాలని, అదే విధంగా రైతుల పంటలకు సాగు నీళ్లు అందించాలని డిమాండ్ బీఆర్‌ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆర్డీవో హనుమా నాయక్‌కు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఏగోళపు శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు తగరం శంకర్ లాల్, కొండ రవీందర్, బడికెల సది, కుంభం రాఘవ రెడ్డి, పెగడ శ్రీనివాస్, రొడ్డ శ్రీనివాస్, ఎరుకల రవి, బండ తిరుపతి, గువ్వల చందు ఉన్నారు.

మంథని : ఆర్డీవో హనుమా నాయక్‌కు వినతి పత్రం అందజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

గౌరవనీయులైన సీనియర్ సివిల్ న్యాయమూర్తి, మంథని

H.M.O.P.No: 10/2023

వీరి మధ్య:-

చింతం శిరీష ...వాది

మరియు

చింతం సుదర్శన్ ...ప్రతివాది

వాది ప్రతివాదులు ఇరువురు భార్యభర్తలు వీరు ప్రేమించుకొని పెద్దలను ఒప్పించి హిందూ సంప్రదాయం ప్రకారం వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు కూడా జన్మించారు. కానీ వీరి మధ్య తీవ్ర మనస్పర్ధలు వచ్చి గత నాలుగు సంవత్సరాల నుండి విడివిడిగా బ్రతుకుతున్నారు. అయితే వాది గారు తన భర్తపై మంథని ఫైకోర్టులో విడాకులు కావాలని కేసు వేసినారు అయితే ప్రతివాది కావాలని తెలిసి నోటీసులను తీసుకోవడం లేదు కావున వాదిగారు కోర్టు వారికి పేపర్ ప్రకటన ద్వారా నోటీసులు ఇవ్వాలని దరఖాస్తు చేసుకున్నారు, కోర్టు వారు పేపర్లో ఇవ్వాలని అనుమతిని ఇచ్చినారు. కావున ప్రతివాది తేది 01-04-2024 రోజున నేరుగా లేదా న్యాయవాది ద్వారా గాని ఉదయం 10:30 గంటలకు పైన పేర్కొన్న కోర్టులో తప్పక హాజరు కాగలరని మనవి లేని ఎడల ఆ తర్వాత ఎలాంటి అభ్యంతరాలు చెప్పినా చెల్లనేరవు కనుక ఈ పేపర్ ద్వారా బహిరంగ ప్రకటన ఇవ్వడం జరిగినది.

ఇట్లు.. సం/- కిలిశెట్టి సదన్ కుమార్, న్యాయవాది

8వ కాలనీ. సెల్: 98499 52580

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.

NT-311802-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన

నమస్తే తెలంగాణ

క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 91827 77571

91827 77194

'మహా' జాతరకు వేళాయె

కోల్‌సిటీ, మార్చి 7: మహా శివ రాత్రి జాతరకు రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని పలు శివాలయాలు ముస్తాబయ్యాయి. గోదావరిఖని శివారు జనగామలో ప్రసిద్ధ శ్రీ త్రిలింగ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, సాయంత్రం ఎదురు కోలు అనంతరం అంగరంగ వైభవంగా శివ పార్వతుల కల్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

మల్లన్న ఆలయం ముస్తాబు

ఓదెల, మార్చి 7: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఓదెల మల్లికార్జునస్వామి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. శుక్రవారం రాత్రి మహా శివరాత్రి జాగరణ సందర్భంగా 8గంటలకు ప్రముఖ ఒగ్గు కథకురాలు, కరాటే కళ్యాణి కచేరి ప్రోగ్రాం ఉంటుందని ఆలయ చైర్మన్ మేకల మల్లేశం యాదవ్ తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు.

పెగడపల్లిలో కల్యాణోత్సవం

కాల్వశ్రీరాంపూర్, మార్చి7 : మహాశివరాత్రిని పురస్కరించుకొని పెగడపల్లి విశ్వేశ్వరాలయంలో అన్నపూర్ణాదేవి-విశ్వేశ్వర కల్యాణాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. స్వామి వారికి మాజీ సర్పంచ్ ఆరెల్లి సుజాత రమేశ్ దంపతులు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు.

శోభాయాత్ర

ఓదెల, మార్చి 7: భ్రమరాంబ మల్లికార్జునస్వామి శోభాయాత్ర గురువారం రాత్రి వైభవంగా ప్రారంభమైంది. స్వామి వారి కల్యాణం మరుసటి రోజు ఓదెలలో స్వామి వార్లను ఊరేగించడం అనవాయితీగా వస్తుంది. మహిళలు మంగళహారతులతో స్వామి వార్లకు స్వాగ తం పలికి కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఒగ్గుడోలు కళాకారుల విన్యాసాలు ఆకర్షించా యి.

ఘనంగా కల్యాణోత్సవం

ధర్మారం, మార్చి 7: రచ్చపల్లిలోని శ్రీ సాంబమూర్తి ఆలయంలో గురువారం శివపార్వతుల కళ్యాణోత్సవం నిర్వహిం చా రు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మూ డు రోజులుగా సాంబమూర్తి ఆలయంలో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బెల్లాల రోజా రాణి- లక్ష్మణ ప్రసాద్, ఆలయ కమిటీ చైర్మన్ కోల వెంకటేశం, సభ్యులు, భక్తులున్నారు

ఎరువుల దుకాణాల తనిఖీ

కమాన్‌పూర్, మార్చి 7: మండలంలోని ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి దోమ ఆది రెడ్డి తనిఖీ చేశారు. నాగారంలోని మల్లికార్జున ఎరువుల దుకా ణం, జూలపల్లిలోని శ్రీరామ, కమాన్ పూర్ లోని శ్రీనివాస ఫర్టిలైజర్స్ దుకాణాలను తనిఖీ చేశారు. జిల్లాలో ఎరువులకు ఎటు వంటి కొరత లేదన్నారు. అధిక ధరలకు విక్రయించవద్దని డీలర్లకు సూచించారు.

ఆర్థిక స్వాతంత్ర్యంతో మహిళా సాధికారత

- కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్
- ఘనంగా మహిళా దినోత్సవం

పెద్దపల్లి, మార్చి7: ఇంట్లో మనం అవలంబించే చిన్న, చిన్న మార్పులతో మహిళా సాధికారత సాధ్యమవుతుందని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో గురువారం ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణశ్రీ, పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మమతా రెడ్డితో కలిసి కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పురుషుల తో సమానంగా క్రీడలు, సైన్యం తదితర రంగాలలో పాల్గొనేందుకు తల్లిదండ్రులు అవకాశం కల్పించాలన్నారు. మహిళలు ఆర్థిక స్వాతంత్ర్యం సాధించాలని, దానితోనే మిగిలిన రంగాలలో అభివృద్ధి సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. మన పిల్లలకు చిన్న తనం నుంచే మహిళలను గౌరవించడం నేర్పించాలని అదనపు కలెక్టర్ అరుణశ్రీ, మున్సిపల్ చైర్‌పర్సన్ మమతారెడ్డి పేర్కొన్నారు.

ప్రశంస పత్రాలు అందజేత..

మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళ ప్రజా ప్రతినిధులు, జిల్లా మహిళా అధికారులు, ఉత్తమ ప్రతిభ చూపిన మహిళ ఉద్యోగులను సన్మానించారు. జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు కలెక్టర్ అందజేశారు. ఈ వేడుకల్లో మహిళా ఉద్యోగులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. 'మహిళలపై వనరులు వెచ్చించండి -దేశ పురోగతిని వేగవంతం చేయండి' అనే నినాదానికి మద్దతు తెలుపుతూ జిల్లా సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన సంతకాల సేకరణ బోర్డుపై కలెక్టర్, అదనపు కలెక్టర్, జిల్లా ఉన్నతాధికారులు సంతకాలు చేశారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి రవూఫ్ ఖాన్, జడ్పీ వైస్ చైర్ పర్సన్ రేణుక, ఎంపీపీలు రమాదేవి, స్రవంతి, డీపీవో లత, డీసీవో శ్రీమాల, డీఈవో డీ మాధవి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన, జిల్లా అధికారులు, మహిళా ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో..

పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ముందస్తు మహిళా దినోత్సవం నిర్వహించారు. చైర్ పర్సన్ మమతారెడ్డి మహిళలతో కలసి కేక్ కట్ చేశారు. మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు లైసెట్టి భిక్షపతి, పెద్ది గీతాంజలి వెంకటేశ్, గాదె మాధవి, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్, మేనేజర్ శివప్రసాద్, ఏఈ సతీశ్, సీనియర్ అకౌంటెంట్ సంతోష, జూనియర్ అసిస్టెంట్ రమాకాంత్, మహిళలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి..

పెద్దపల్లి కమాన్, మార్చి 7 : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని పెద్దపల్లి ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి డాక్టర్ డీ హేమంత్‌కుమార్ అన్నారు. పెద్దపల్లి గాయత్రి డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. జడ్జి హేమంత్‌కుమార్ వేడుకలను ప్రారంభించారు. కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, కరస్పాండెంట్ అల్లెంకి రజనీ, ప్రిన్సిపాల్ జె. రవీందర్, విద్యార్థినులు పాల్గొన్నారు.

పెద్దపల్లి : మున్సిపల్ చైర్‌పర్సన్‌ను సన్మానిస్తున్న కలెక్టర్, అధికారులు

ట్రినిటీ ఇంజినీరింగ్ కళాశాలలో..

పెద్దపల్లి ట్రినిటీ ఇంజినీరింగ్ కళాశాలలో లెక్చరర్లు, విద్యార్థినులు కేక్ కట్ చేశారు. స్వీట్లు తినిపించుకున్నారు. అధ్యాపకురాళ్లకు ఆట పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ట్రినిటీ కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్‌కుమార్, లెక్చరర్లు పాల్గొన్నారు.

జూలపల్లి, మార్చి 7 : ఎంపీడీవో కార్యాలయంలో మహిళలను సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఇక్కడ ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి, కాచాపూర్ ఎంపీటీసీ సభ్యురాలు మారుపాక శ్రీలత, ఎంపీడీవో పద్మజ, మండల వైద్యాధికారి సంపత్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

సుల్తానాబాద్, మార్చి 7 : శ్రీవాణి కళాశాలలో మహిళా లెక్చరర్లు, బోధనేతర మహిళా సిబ్బందిని సన్మానించారు. విద్యాసంస్థల చైర్మన్ రేకులపల్లి విజయ , ప్రిన్సిపాల్ బండారి కమలాకర్, బాలసాని శ్రీనివాస్, రజిత, అనిత, శ్వేత, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్‌సిటీ, మార్చి 7: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్త్రీ సాధికారిత విభాగం ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. విద్యార్థినులు ఆటపాటలతో అలరింపచేశారు. కన్వీనర్ డాక్టర్ కిరణ్మయి, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రాజేశ్, శారద, సుబ్బారావు, శ్రీదేవి, సంగీత, తదితరులు ఉన్నారు.

సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో..

గోదావరిఖని, మార్చి 7: సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో జీఎం చింతల శ్రీనివాస్, సేవా అధ్యక్షురాలు చింతల లక్ష్మీ శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. నాయకులు ఆరెల్లి పోచం, ఏజీఎం లక్ష్మీనారాయణ, చిలక లక్ష్మీ, సారంగపాణి, రమేశ్, తిరుపతి తదితరులున్నారు.

మహిళలకు ఆటల పోటీలు

రామగిరి, మార్చి 7: ఆర్జీ-3, ఏపీఏ ఏరియాలో సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలకు స్థానిక సీఈఆర్ క్లబ్‌లో వివిధ ఆటల పోటీలు నిర్వహించారు. పోటీలను పీఎం రవీందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈనెల 11న జరిగే వేడుకల్లో బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. డీవైపీఎం శ్రీహరి, సంయుక్త కార్యదర్శి ఉమాదేవి, సేవా కో-ఆర్డినేటర్ రాయమల్లు , సభ్యులు పాల్గొన్నారు.

మంథని, మార్చి7: మంథనిలోని ఆర్డీవో కార్యాలయంలో ముందస్తు మహిళా దినోత్సవం నిర్వహించారు. ఆర్డీవో కార్యాలయంలో మహిళాఉద్యోగులను హనుమా నాయక్ సన్మానించారు. కృష్ణవేణి పాఠశాలలో టీచర్లకు కానుకలు అందజేశారు. డీఏవో రవీందర్, ప్రిన్సిపాల్ జాఫర్, ఉద్యోగులు ఉన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి : ఎమ్మెల్యే

ఓదెల, మార్చి 7: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. లంబాడితండాలో గిరిజన మహిళలతో కలిసి ఎమ్మెల్యే కేక్ కట్ చేశారు. అనంతరం వారికి శుభా కాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ కునా రపు రేణుకాదేవి, నిమ్మానాయక్, గిరిజనులు గుగులోతు రాజమ్మ, వీరమ్మ, మల్లమ్మ, శాలమ్మ, స్వప్న, శంకరమ్మ, లక్ష్మి, పరెంగం, కవిత, గంగమ్మ, అంగన్ వాడీ టీచర్ స్వరూప, లింగేశ్, లక్ష్మణ్, మోహన్, సతీశ్ పాల్గొన్నారు.

ఓదెల : గిరిజన మహిళలకు కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

గోదావరిఖని : జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సేవా అధ్యక్షురాలు

పెద్దపల్లి కమాన్: ట్రినిటీలో కేక్ కట్ చేస్తున్న అధ్యాపకురాళ్లు

అక్కపల్లి భూ నిర్వాసితులకు పట్టాల పంపిణీ



పట్టాలు పంపిణీ చేస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

రామగిరి,మార్చి 7 : ఆర్జీ - 3లోని ఓసీపీ-2 ఉపరితల గని విస్తరణలో భాగంగా అక్కపల్లిలో చేపట్టిన భూ సేకరణలో భూములు, ఇండ్లు కోల్పోయిన భూ నిర్వాసితులకు పట్టాలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ శాసన సభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పంపిణీ చేశారు. అక్కపల్లి నిర్వాసితులకు బిట్టుపల్లి శివారులో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో నూతనంగా నిర్మించిన వాటర్ ట్యాంక్, పంచాయతీ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతోపాటు అక్కడ పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసిన ఆర్ అండ్ ఆర్ విలేజీని గురువారం అక్కెపల్లి గ్రామానికి చెందిన కొంత మంది భూ నిర్వాసితులకు ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేశారు. సచివాలయంలో ఏర్పా టు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ టీ జీవన్ రెడ్డి, డైరెక్టర్ (ఆపరేషన్స్, పర్సనల్) ఎన్‌వీకే.శ్రీనివాస్, జీఎం (ఎస్టేట్స్) ఎస్డీఎన్ సుభాని, రామగుండం-3 ఏరియాలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఆర్జీ-3 జీ.ఎం ఎన్ సుధాకర రావు, ఏపీఏ జీఎం కే వెంకటేశ్వర్లు, ఆర్జీ-2 జీ.ఎం. ఎల్వీ సూర్య నారాయణ పాల్గొన్నారు.

ఇసుక లభ్యతపై నివేదిక సమర్పించాలి

పెద్దపల్లి, మార్చి7: జిల్లాలోని రీచ్ లలో ఉన్న ఇసుక లభ్యతపై నివేదిక తయారు రూపొందించాలని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీకృత కలెక్టరేట్ లోని తన చాంబర్‌లో జిల్లా స్థాయి ఇసుక సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని 26 ఇసుక రీచ్‌లను మరోసారి మైనింగ్, రెవెన్యూ, భూగర్భ జలా లు, నీటి పారుదల శాఖ, టీఎస్‌ఎండీసీ శాఖ లు సంయుక్తంగా పరిశీలించి, అందుబాటు లో ఉన్న ఇసుకపై సమగ్ర నివేదిక తయారు చేయాలని ఆదేశించారు. జిల్లాలో నిర్వహించే నీటిపారుదల ప్రాజెక్టు పనులు, ప్రభుత్వ కార్యక్రమాలకు ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సాయంత్రం 6 గంటల తరువాత ఇసుక రీచ్‌లో నుంచి ఎట్టి పరిస్థితుల్లోనూ వే బిల్లు జారీ చేయవద్దని అధికారులను ఆదేశించారు. సమావేశంలో మైనింగ్ శాఖ ఏడీ సాయి నాథ్, సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీలు సంపూర్ణ సహకారం అందించాలని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ కోరారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రతిపాదనలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా అవసరమైన మేర పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ఎన్నికల కమిషన్‌కు ప్రతిపాదనలు పంపామని తెలిపారు. ప్రతి మూడు నెలలకోసారి ఓటరు జాబితా అప్ డేట్ చేస్తున్నామని, వయోజనులందరికీ ఓటు హక్కు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. సమావేశంలో పార్టీల నాయకులు ఉప్పు రాజ్‌కుమార్, శశిభూషణ్, పీ సంపత్ రావు, సీపెల్లి రవీందర్, టీ సదానందం, తిరుపతి, దుర్గయ్య, అనిల్, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్, కలెక్టరేట్ ఎన్నికల సెక్షన్ సిబ్బంది ఈశ్వర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మల్లయ్య చిత్రం పటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి కొప్పుల, నాయకులు

చందర్‌కు పరామర్శ

గోదావరిఖని, మార్చి 7: బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తండ్రి ఇటీవల మరణించడంతో ఆ కుటుంబాన్ని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ప్రభుత్వ విప్ బాల్క సుమన్, మాజీ ఎమ్మెల్యేలు నడిపెల్లి దివాకర్ రావు, దుర్గం చిన్నయ్య పరామర్శించారు. మల్లయ్య చిత్రపటంపై పూలు చల్లి నివాళులర్పించారు. ఆ కుటుంబానికి సానుభూతి తెలిపారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

ఓదెల, మార్చి 7: మండలంలోని లంబాడితండా, నాంసానిపల్లి, అబ్బిడిపల్లి, భీమరిపల్లి, గూడెం, గుంపుల, శానగొండ, జీలకుంట, మడక గ్రామాల్లో ఉపాధిహామీ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణాలకు ఎమ్మెల్యే విజయరమణారావు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు కావాల్సిన సౌకర్యాలు అన్ని కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ కునారపు రేణుకాదేవి, ప్యాక్స్ చైర్మన్ ఆళ్ల సుమన్‌రెడ్డి, మాజీ చైర్మన్ గోపు నారాయణరెడ్డి, నాయకులు, తహసీల్దార్ యాకన్న, ఎంపీడీఓ తిరుపతి, పీఆర్ఏఈ జిన్నా సమ్మిరెడ్డి, ఎంపీఓ అబ్దుల్ వాజిద్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఉపాధ్యాయుల వినతి

ఉద్యోగుల పాలిట శాపంగా మారిన 317 జీవోను రద్దు చేయాలని కోరుతూ డీటీఎఫ్ నాయకులు ఎమ్మెల్యే విజయరమణారావుకు వినతి పత్రాన్ని అందజేశారు. పొత్కపల్లికి వచ్చిన ఎమ్మెల్యేకు తమ గోడు వెళ్లబోసుకు న్నారు. ఇక్కడ డీటీఎఫ్ నాయకులు అమృత కిషోర్, సాంబయ్య, శ్రీనివాస్, భద్రయ్య, రమేశ్, జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో మహిళా ఆత్మహత్యాయత్నం

ఫర్టిలైజర్‌సిటీ, మార్చి 7: గోదావరిఖని గోదావరి బ్రిడ్జి నుంచి గోదావరిలో దూకి ఓ మహిళా ఆత్మహత్యకు యత్నించింది. గమనించిన స్థానికులు, బ్లూకోల్ట్స్ సిబ్బంది అ మహిళను కాపాడిన సంఘటన గురువారం మధ్యాహ్నం జరిగింది. వివరాలిలా ఉన్నాయి. మంచిర్యాలకు చెందిన మహది పుష్పలత కుటుంబ కలహాలతో కలత చెంది గోదావరి బ్రిడ్జి మీదుగా వచ్చి గోదావరిలో దూకింది. స్థానికులు గమనించి 100 డయల్‌కు ఫోన్ చేశారు. గోదావరిఖని టూటౌన్ సీఐ రవీందర్ స్పందించి బ్లూకోల్ట్స్ సిబ్బంది వెంకటస్వామి, పూర్ణచందర్‌ను అప్రమత్తం చేశారు. వారు ఘటన స్థలానికి వెళ్లగా, అప్పటికే అటుగా వెళ్తున్న గోదావరిఖని హనుమాన్‌కు చెందిన సాగర్‌తో కలిసి సిబ్బంది మహిళను రక్షించడానికి నదీలోకి తాడు చేశారు. జాలర్లు నదీలోకి బోటుతో వెళ్లి మహిళను రక్షించి ఒడ్డుకు చేర్చారు. సురక్షితంగా మహిళను చేర్చడంతో స్థానికులు బ్లూకోర్టు సిబ్బంది, సాగర్‌ను అభినందించారు.

పీఏసీఎస్‌లో విచారణ

ముత్తారం, మార్చి 7: ముత్తారం పీఏసీఎస్ ఆధ్వర్యలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఐదేళ్లుగా సుతిలి, కొనుగోలు పేరిట కోట్లాది రూపాయల కుంభ కోణం జరిగిందని, దీనిపై విచారణ చేపట్టాలని హైదరాబాద్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డెరెక్టర్ (ఈడీ)కి కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య ఫిర్యాదు చేసిన విషయం విధితమే. ఈ మేరకు జిల్లా సహకార సంఘం సీనియర్ ఇన్ స్పెక్టర్ మహమ్మద్ ముసాసిర్ హైమద్ గురువారం మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో విచారణ చేపట్టారు. పలు రికార్డులను స్వాధీనం చేసుకున్నారు.

మోసపూరిత కాంగ్రెస్‌ను బొందపెట్టాలి

- అబద్ధాల పునాదులపై ఆ పార్టీకి అధికారం
- బీఆర్‌ఎస్ పాలనలోనే సబ్బండ వర్గాలకు న్యాయం
- పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి గడ్డపై గులాబీ జెండా ఖాయం
- పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్‌ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

పెద్దపల్లి, మార్చి7: 'అసెంబ్లీ ఎన్నికల సమయంలో అబద్ధాలు ప్రచారం చేసి కాంగ్రెస్ గద్దెనెక్కింది. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా మోసం చేసింది' అని పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్‌ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ నిప్పులు చెరిగారు. అలాంటి మోసపూరిత పార్టీని పార్లమెంట్ ఎన్నికల్లో తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ పదేండ్ల పాలనలో అన్నివర్గాలకు మేలు చేసిన బీఆర్‌ఎస్ పార్టీకి పట్టంగట్టాలని విజ్ఞప్తిచేశారు. పెద్దపల్లిలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో గురువారం ఆయన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డితో కలిసి విలేకరులతో మాట్లాడారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పెద్దపల్లి గడ్డపై గులాబీ జెండా రెపరెపలాడడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సంపద సృష్టించి పేదలకు పంచడం బీఆర్‌ఎస్ విధానమైతే, ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా వంచించడం కాంగ్రెస్ విధానమని ఎద్దేవా చేశారు. మూడు నెలల్లోనే కాంగ్రెస్ సర్కారు వాగ్దానాలను అమలు చేయకుండా చేతులెత్తేసిందని విమర్శించారు. సాగునీరివ్వకపోవడంతో రైతులు రోడ్డెక్కే పరిస్థితి వచ్చిందన్నారు. ఇప్పటికైనా చిత్తశుద్ధి ఉంటే వెంటనే రైతు రుణమాఫీ చేయాలని, మేడిగడ్డకు మరమ్మతు చేయించి పంటలను కాపాడాలని డిమాం డ్ చేశారు. నాపై నమ్మకంతో పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించిన కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్, నాయకులు బండారి స్రవంతి శ్రీనివాస్, బాలాజీ రావు, మోహన్‌రావు, ఉప్పు రాజ్‌కుమార్ ఉన్నారు.

గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంలో సర్వం కోల్పోతున్నాం

మంథని, మార్చి 7: గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంలో భూములు, ఇండ్లు, బావులు, మోటర్లు సర్వం కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలని గురువారం పెద్దపల్లి మంథని ఆర్డీవో కార్యాలయం ఎదుట పుట్టపాక గ్రామస్తులు, రైతులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు మార్కెట్‌లో డిమాండ్ ప్రకారం పరిహారం ఇవ్వాలన్నారు. కానీ అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వారు విడుదల చేసిన గెజిట్‌లోనూ భూముల వివరాలు తప్పులు దొర్లాయన్నారు. ఇప్పటికైనా సవరణ చేయాలన్నారు. విషయం తెలుసుకున్న ఆర్డీవో హనుమానాయక్ అక్కడికి చేరుకొని నిరసనకారులతో మాట్లాడారు. గెజిట్ ప్రకారం నడుచుకోవాలని, ఏమైనా ఇబ్బందులు ఉంటే కోర్టును ఆశ్రయించవచ్చన్నారని రైతులు తెలిపారు. ఇక్కడ గ్రామస్తులు పెగడ శ్రీనివాస్, రొడ్డ శ్రీనివాస్, మోతే నారాయణ రెడ్డి, మల్లయ్య, మిట్ట రాజశేఖర్, కమలాకర్ రెడ్డి, నగునూరి శ్రీనివాస్, నరిగే సదయ్య, రాజయ్య ఉన్నారు.

కుష్ఠు వ్యాధి నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

పెద్దపల్లి, మార్చి7: జిల్లాలో కుష్టు వ్యాధి నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణశ్రీ వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో కుష్ఠు వ్యాధి నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం జిల్లాలో 63 మంది చికిత్స పొందుతున్నారని చెప్పారు. సమావేశంలో డీఎంహెచ్‌వో డాక్టర్ కే ప్రమోద్ కుమార్, డిప్యూటీ డీఎంహెచ్‌వో డా కృపాబాయి, డీసీహెచ్‌వో డాక్టర్ రమాకాంత్, డీపీఎంవో పీ జయాకర్, జడ్పీ సీఈవో కే నరేందర్, డీఆర్‌డీవో రవీందర్, డీఈవో డీ మాధవి, డీపీవో ఆర్‌ఏఎస్‌పీ లత, జిల్లా సంక్షేమ అధికారి రవూఫ్ ఖాన్, డిప్యూటీ డెమో వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

జనజీవన స్రవంతిలో కలవండి

కాల్వశ్రీరాంపూర్, మార్చి7 : మావోయిస్టులు కాలం చెల్లిన సిద్ధాంతాలను వదిలి, జనజీవన స్రవంతిలో కలవాలని సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, ఎస్ఐ ఓంకార్ యాదవ్ పిలుపునిచ్చారు. కిష్టంపేటకు చెందిన మావోయిస్టు రాష్ట్ర కార్యదర్శి కంకణాల రాజిరెడ్డి అలియాస్ వెంకటేశ్ తల్లి వీరమ్మను గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా వీరమ్మకు మేమున్నామంటూ ధైర్యం చెప్పారు. ఆరోగ్య, కుటుంబ పరిస్థితుల గురించి తెలుసుకున్నారు. అనంతరం సీఐ మాట్లాడుతూ మావోయిస్టులు ప్రభుత్వానికి లొంగిపోయి భార్యాబిడ్డలతో సుఖ సంతోషాలతో జీవించాలని కోరారు. రాజిరెడ్డి అడవుల్లో ఉండి సాధించేదేమి లేదన్నారు. కొడుకు లేడనే బాధతో వీరమ్మ మానసికంగా ఇబ్బంది పడుతుందన్నారు. కాగా, వృద్ధాప్యంలో ఉన్న తనకు రాజిరెడ్డిని చూడాలని ఉన్నదని వీరమ్మ చెప్పారు.